

అన్‌లైన్ బెట్టింగ్‌లతో కలిగే నష్టాలను వివరించే అవగాహన ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న హరీశ్‌రావు

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మార్చి 23: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించే అవగాహన ఫ్లెక్సీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది యువత విద్యార్థులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యసనాల బారినపడి విలువైన జీవితాలను బలిచేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, నాయకులు పాల సాయిరామ్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నిమ్మరాజనీకాంత్‌రెడ్డి, కామని శ్రీనివాస్, ఎల్లారెడ్డి, సాయిప్రేమ్, పెర్కబాబు, కర్రోళ్ల సతీశ్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానానికి ప్రసిద్ధి సిద్దిపేట

ఆధ్యాత్మిక, అన్నదాన కార్యక్రమాలకు సిద్దిపేట ప్రసిద్ధి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలో రామరాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం గొప్ప కార్యక్రమమన్నారు. సిద్దిపేటలో ఏ కార్యక్రమం తలపెట్టినా విజయం వరిస్తుందని గుర్తుచేశారు.అనంతరం ట్రస్ట్ సభ్యులు హరీశ్‌రావును సత్కరించారు.

చిన్నారికి అండగా నిలిచి..

ఎనిమిదేండ్ల చిన్నారి గుండె ఆపరేషన్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అండగా నిలిచారు. ఆదివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో చిన్నారి గుండె ఆపరేషన్ కోసం రూ.2లక్షల ఎల్‌వోసీ అందజేశారు.సిద్దిపేట పట్టణం లింగారెడ్డిపల్లికి చెందిన రమేశ్, లత దంపతుల కూతురుకు గుండె సమస్య వచ్చింది. దీంతో చిన్నారికి గుండె ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో వారు హరీశ్‌రావుని కలిసి బిడ్డ ఆరోగ్యానికి అండగా ఉండాలని కోరారు.స్పందించిన ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్ ఆత్మీయ సమ్మేళనంలో సభ్యులను సన్మానిస్తున్న హరీశ్‌రావు

పలు కుటుంబాలకు హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేట, మార్చి 23: సిద్దిపేట పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం పరామర్శించారు. పార్టీ సీనియర్ నాయకుడు లోక లక్ష్మీరాజ్యానికి ఇటీవల మోకాళ్ల ఆపరేషన్ జరగగా ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకుడు బండం శ్రీనివాస్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌కు ఇటీవల ఆపరేషన్ జరగగా అతడి నివాసంలో పరామర్శించారు.కాళ్లకుంటకాలనీకి చెందిన పార్టీ నాయకుడు శ్రీకాంత్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న హరీశ్‌రావు

పంచాంగం ఆవిష్కరణ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, మార్చి 23: పట్టణంలోని మురళీకృష్ణాలయంలో ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఈ మారుతి, మాదాడి జశ్వంత్‌రెడ్డి, శ్రీవాసవి మాత నిర్వాహకులు శివకుమార్, గోలి సంతోష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన పల్లా



హనుమకొండలో కల్రాంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు, మార్చి 23: ధూళిమిట్ట మండలం హనుమతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ రేణుకాభర్త జాటోత్ కల్రాం ఇటీవల మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ చికిత్స చేయించుకుని దవాఖానలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరితో కలిసి ఆదివారం బాధితుడిని పరామర్శించారు.

దొంగయాత్ర చేస్తున్న నర్సారెడ్డి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, మార్చి 23: మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాదయాత్ర పేరుతో చేపడుతున్నది దొంగ యాత్ర అని బీఆర్ఎస్ గజ్వేల్, కొండపాక, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మధు, కుమార్‌యాదవ్, నవీజ్‌మీరా, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జుబెర్‌పాషా విమర్శించారు. ఆదివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. తాపాస్‌పల్లి డ్యామ్ నుంచి నీళ్లు ఇస్తారనే ఆశతో రైతులు పంటలు సాగు చేసుకున్నారని దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి డీ-4కెనాల్ ద్వారా సాగునీళ్లు ఇప్పించాలన్నారు. గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉండే వంటేరు ప్రతాప్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మాజీ కౌన్సిలర్ చందు, రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మాజీ జడ్పీటీసీ ఎల్లయ్య, నర్సింగరావు, కనకయ్య, ఉమార్, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

సారయ్యకు గౌరవ డాక్టరేట్

గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న రాగుల సారయ్య

మద్దూరు, మార్చి 23: మండలంలోని లద్దూరు గ్రామానికి చెందిన ఒగ్గు కథ యువ సామ్రాట్ రాగుల సారయ్యకు గౌరవ డాక్టరేట్ వరించింది. యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ ఫేస్ కౌన్సిల్ (నైజీరియా) సొసైటీ సంయుక్తంతో తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలో షైన్ బాగ్ కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సారయ్య గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పల్లె నుంచి ఢిల్లీ వరకు ఒగ్గు కథ చెప్పి అనేక జాతీయ,అంతర్జాతీయ వేదికలపై ఆకట్టుకున్నాడు. మల్లన్న పట్నాలు, బీరప్ప కథలు, ఎల్లమ్మ కథలు, నల్లపోచమ్మ, ఎర్రపోచమ్మ, లక్ష్మీనరసింహస్వామి, పెద్దిరాజుపెద్దమ్మ, వరదచ్చమల్లన్న, అపురూపావతి, సారంగధర, కాంతామతి, కనకతార, నలదమయంతి, శ్రీమన్‌దాత, కీలుగుర్రం, అమరశీల, రంభరంపాన, శివకుమార, ఐదు మల్లెపూలు, బాగనాగమ్మ వంటి కథలు చెప్పి అందరినీ ఆకట్టుకుంటుండడంతో గౌరవ డాక్టరేట్ లభించింది.

అమరవీరుల స్తూపానికి పూర్వ వైభవం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

తోర్నాలలో నూతన అమరవీరుల స్తూపం, స్వాగత తోరణానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఇంద్రగూడెంలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మార్చి 23: అమరవీరుల స్తూపానికి పూర్వ వైభవం తీసుకొస్తానని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాలలో ఉన్న అమరవీరుల స్తూపం, గ్రామ స్వాగత తోరణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు అద్భుత స్వాగత తోరణం నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాఘవాపూర్ మధిర గ్రామమైన ఇంద్రగూడెంలో బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్నారు. కుర్మ సంఘం నాయకులు బోనాలు, డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీదేవీచందర్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య, బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు యాదయ్య, మాజీ సర్పంచ్ పరమేశ్వర్, రాజు పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలి

అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని పెద్దమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవం, రేణుకా ఎల్లమ్మ అమ్మవారి 49వ వార్షికోత్సవాల సందర్భంగా ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రూ. 32 లక్షలు మంజూరు చేసుకొని పెద్దమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, ముదిరాజ్, గౌడ సంఘం ప్రతినిధులు హరీశ్‌రావును సన్మానించారు.

కేటీఆర్‌కు బ్రహ్మరథం పట్టిన కార్యకర్తలు

కేటీఆర్ రాకకోసం వేచి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, నాయకులు

కోహెడ, మార్చి 23: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం తలపెట్టిన బీఆర్ఎస్ సన్నాహక సభకు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాజీవ్ రహదారి శనిగరం స్టేటీ వద్ద బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పేర్యాల రవీందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, నాయకులు ఆవుల మహేందర్, అబ్దుల్ రహీం, భీంరెడ్డి రాజిరెడ్డి, పొన్నాల లక్ష్మణ్, జాలిగాం శంకర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఈతవనం దగ్ధం

నంగునూరు, మార్చి 23: మండలంలోని రాజగోపాల్‌పేటలో గౌడ సొసైటీకి సంబంధించిన ఐదెకరాల ఈత వనం(సుమారు 300 చెట్లు) దగ్ధమైంది. గుర్తుతెలియని వ్యక్తుల చర్యలతో వృత్తిని నమ్ముకుని ఉపాధి కోల్పోతున్నామని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

మట్టి స్నానం ఆరోగ్యకరం

సిద్దిపేట, మార్చి 23: వేసవిలో మట్టి స్నానం ఆరోగ్యకరమని వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో ఆయుర్వేద మట్టి స్నాన కార్యక్రమం సిద్దిపేట ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మట్టి స్నానం నిర్వహించామన్నారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ గౌరవ అధ్యక్షుడు కొమురవెల్లి అంజయ్య మాట్లాడుతూ మానవుడు ప్రకృతికి దూరమై నప్పటి నుంచి రోగాల బారిన పడుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు తోట సతీశ్, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ చిప్ప ప్రభాకర్, పతంజలి యోగా చీఫ్ ప్యాట్రన్ ఐత అంజయ్య వ్యాసమహర్షి యోగా సభ్యులు స్వామి, రాజమల్లు, రాజ్‌కుమార్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో మట్టి స్నానంలో పాల్గొన్న సభ్యులు

సమస్యల పరిష్కారమే సీపీఐ ధ్యేయం

ఆకునూరులో మాట్లాడుతున్న అశోక్

చేర్యాల, మార్చి 23: సమస్యల పరిష్కారమే సీపీఐ ధ్యేయమని ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. మండలంలోని ఆకునూరులో ఆదివారం ఈ నెల 25న చేర్యాల పట్టణంలో నిర్వహించే సీపీఐ శత వార్షికోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సత్య నారాయణ, రాజు, కనకయ్య, యాదయ్య, మల్లేశం, మల్లేశం, యాదయ్య, వీరయ్య, శ్రీను పాల్గొన్నారు.

చేర్యాలలో 1989-90 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అ'పూర్వ' సమ్మేళనం

చేర్యాల, మార్చి 23 : పట్టణంలోని వివేకానంద ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 1989-90 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఎర్ర బెల్లి సుధర్, ఉప్పల ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన, వ్యాఖ్యాతగా మంగళగిరి రామచంద్ర మూర్తి వ్యవహరించారు. జడ్పీహెచ్ఎస్ పెద్ద మ్మగడ్డ (బాలురు), జూనియర్ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంగళగిరి శేషాచార్యులు, అవుశర్ల నర్సింహులు, దుద్దెళ్ల కృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్‌టౌన్, మార్చి 23: హుస్నాబాద్‌లో 1974-75 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు సమ్మేళనం జరుపుకొన్నారు. పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ మాతకు పూజలు చేశారు. కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై పూర్వవిద్యార్థులను అభినందించారు. బండి రాజేందర్, కొండ లక్ష్మణ్, సత్యం, కనకరాజు, ఆశోక్ రావు, దేవేందర్, కుంట మల్లయ్య, మైదం శెట్టి వీరన్న, మర్యాల బుచ్చిరాంరెడ్డి, ఎండీ అఫ్జల్, అబ్బాస్, శివానందం పాల్గొన్నారు.

రాయపోల్‌లో...

రాయపోల్, మార్చి 23: సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండలంలోని వడ్డేపల్లికి చెందిన విద్యార్థులు 1972-75లో డిగ్రీ పూర్తిచేశారు. 50 ఏండ్ల తర్వాత వడ్డేపల్లిలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డి మాట్లాడారు. 50 ఏండ్ల క్రితం డిగ్రీ చదువుకున్న వారందరూ కుటుంబ సభ్యులతో కలిసి సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రిటైర్డు పోస్టుమాస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, గాల్‌రెడ్డి, నాగభూషణం, అంజయ్య, జయసూర్య, రామచందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్: వడ్డేపల్లిలో డిగ్రీ పూర్వవిద్యార్థుల సమ్మేళనం

హుస్నాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హుస్నాబాద్ నుంచి కరీంనగర్ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కరీంనగర్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 23: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ రజోత్సవ సన్నాహక సభకు హుస్నాబాద్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కరీంనగర్ సభకు తరలివెళ్లిన వారిలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, మండల శాఖ అధ్యక్షుడు గంగం మదన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రామిరెడ్డి, బొల్లి శ్రీనివాస్, వాల నవీన్‌రావు, బోజు రవీందర్ ఉన్నారు.

సాహిత్య పురస్కారాలు అందిస్తున్న కొండి మల్లారెడ్డి

భారతీయ సాహిత్యం తల్లివేరు లాంటిది

సిద్దిపేట టౌన్, మార్చి 23: భారతీయ సాహిత్యం తల్లివేరు లాంటిదని ప్రముఖ సాహిత్య విమర్శకుడు మురళీకృష్ణ అన్నారు. వెన్నెల సాహితీ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఆదివారం ఉగాది కవిసమ్మేళనం జరిగింది. కవిత్వాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి కవులు నిరంతరం ప్రజాపక్షం వహించి రచనలు చేయాలని తెలంగాణ రచయిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సొప్పదండి విద్యాసాగర్ సౌజన్యంతో కవులకు సురవరం ప్రతాప్‌రెడ్డి స్మారక సాహిత్య పురస్కారాలు అందజేశారు. నర్సింహారెడ్డి, యాదగిరి, మహ్మద్ పాషా, మహిపాల్, మోర మోహన్, త్రివిక్రమ్‌శర్మ, మహేందర్, రవీందర్, ఉమాశంకర్, సుధాకర్, సుజాత, ప్రసాద్, వనితారాణి, శ్రీధర్, ఎడ్లలక్ష్మి, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, ఐలయ్య, సుగుణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో జిల్లాకు రెండు పతకాలు

పతకాలు సాధించిన క్రీడాకారులు

సిద్దిపేట, మార్చి 23: గరిడియం ఇంటర్నేషనల్ పాఠశాల కొల్చూరులో జరుగుతున్న రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో జిల్లాకు రెండు పతకాలు వచ్చాయి. కొండపాక సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలకు నరేశ్ అండర్-20 బాలుర విభాగం జావెలిన్‌త్రోలో బంగారు పతకం, జడ్పీహెచ్ఎస్ పోతరెడ్డిపేట పాఠశాలకు చెందిన నికిత అండర్-16 బాలికల జావెలిన్‌త్రోలో వెండి పతాకం సాధించారని జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకటస్వామిగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, బండారుపల్లి శ్రీనివాసులు, పన్యాల రామేశ్వర్‌రెడ్డి, ఏర్వ అశోక్, కడకంచి ఉప్పలయ్య, కామిరెడ్డి రవీందర్‌రెడ్డి, బయ్యారపు కనకరెడ్డి, ప్రవీణ్, ప్రభాకర్, నిశాంక్‌గౌడ్, లక్ష్మణ్ పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

భక్తజన సంద్రంగా మల్లన్న క్షేత్రం

- 'అగ్నిగుండాల' వారానికి భారీగా తరలివచ్చిన భక్తులు



మల్లన్న రాజగోపురం ఎదుట భక్తుల రద్దీ

చేర్యాల, మార్చి 23 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రంగా మారింది. చివరి ఆదివారం, అగ్నిగుండాల కార్యక్రమాల సందర్భంగా 50వేలకు పైగా భక్తులు తరలివచ్చారు. గతేడాది డిసెంబర్‌లో ప్రారంభమైన మల్లికార్జునుడి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది 10 వారాల పాటు కొనసాగాయి. శనివారం నుంచే భక్తులు క్షేత్రానికి చేరుకున్నారు. ఆదివారం వేకువజామునే నిద్రలేచిన భక్తులు గదుల్లో పవిత్ర స్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు, చిలుక పట్నం, నజరుపట్నం, మహామండప పట్నాలు వేయించి పూజలు చేశారు. గుట్ట పైభాగంలో ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే అగ్నిగుండాల కార్యక్రమాన్ని కనులారా వీక్షించేందుకు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు క్షేత్రంలో వేచి ఉన్నారు. ఈవో రామాంజనేయులు, పాలక మండలి సభ్యులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకుడు శ్రీరాములు, సురేందర్, సిబ్బంది, అర్చకులు, ఒగ్గ పూజారులు భక్తులకు సేవలందించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ శ్రీను, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్సైలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, మార్చి 23: గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని గాంధీనగర్‌లోని ఐడీవోసీలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ అదనపు కలెక్టర్లు, మండల అధికారులు, గ్రామ కార్యదర్శులతో ఆదివారం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్కతుర్తి మండలం దామెరలో తాగునీటి పైపులైన్‌కు రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. అంతకుముందు స్థానిక ఆర్యవైశ్యభవన్‌లో 45లక్షలతో నిర్మించిన ఏసీ ఫంక్షన్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసే సుందరీకరణ స్థలాన్ని పరిశీలించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, అదనపు కలెక్టర్లు గరిమాఅగర్వాల్, ప్రపుల్‌దేశాయ్, హమీద్, వెంకటరెడ్డి, గీతకార్పొరేషన్ ఎండీ ఉదయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డీవో రామమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అధ్యాపకుడికి గౌరవ డాక్టరేట్

హైదరాబాద్, మార్చి 23(నమస్తే తెలంగాణ): సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జంతుశాస్త్రం అధ్యాపకుడిగా పనిచేస్తున్న జి.వైకుంఠానికి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. కళారంగంలో చేసిన సేవలకు డాక్టరేట్‌ను ప్రకటించగా, ఆదివారం పుదుచ్చేరిలో నిర్వహించిన కార్యక్రమంలో వైకుంఠం గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు.

పరిస్థితి విషమించి బీఆర్ఎస్ నాయకుడి మృతి

దుబ్బాక, మార్చి 23: దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఎనగర్తికి చెందిన వెంకటపతి కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దవాఖానకు వెళ్లి మృతుడి కుటుంబీకులను పరామర్శించారు.

నిరుపేదకు చేయూత

కొమురవెల్లి, మార్చి 23: మండలంలోని గురువన్నపేటకు చెందిన జిల్లా రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అదే గ్రామానికి చెందినవారు రాజయ్య కుటుంబానికి బాసటగా నిలిచారు. బాధిత కుటుంబానికి 75కిలోల బియ్యం, 10 కిలోల నూనె, సామగ్రి అందజేసి ఆపదలో అండగా ఉంటామని నిరూపించారు.

'మల్లన్న' కాటేజీలో చోరీ

చేర్యాల, మార్చి 23: కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనం కోసం వచ్చిన భక్తుడు బసచేసిన మల్లన్న కాటేజీలో ఆదివారం చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా హయత్‌నగ